రాశి ఫలాలు

19.11.2023 నుంచి 25.11.2023 వరకు

గుడి ఉమా మహేశ్వరశర్మ సిద్ధాంతి
ఎం.ఎస్సీ., నిర్మల్ పంచాంగకర్త
నల్లకుంట, హైదరాబాద్. సెల్: 9885096295
ఈ మెయిల్ : nirmalsiddhanthi@yahoo.co.in

మేషం

ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తవుతాయి. వృత్తి, వ్యాపారాలు సంతృప్తిగా కొనసాగుతాయి. ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఆఫీసులో అధికారులతో, తోటి ఉద్యోగులతో స్నేహంగా ఉంటారు. చాకచక్యంగా పనులను పూర్తి చేసుకుంటారు. విద్యార్థులకు అనుకూలమైన వారం. డబ్బు చేతికి అందుతుంది. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. మంచి వారితో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి. వ్యవసాయదారులకు సంతృప్తికరమైన వారం. రాజకీయాల్లో అనుకూల ఫలితాలు ఉంటాయి.

వృషభం

వృత్తి, వ్యాపారాల్లో అనుకూల ఫలితాలు. కొంత శ్రమ ఉండవచ్చు. తగిన ప్రతిఫలమూ ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. బరువు, బాధ్యతలను సంతోషంగా స్వీకరిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. కష్టానికి తగిన ప్రతిఫలాన్ని పొందుతారు. ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతారు. తోటి ఉద్యోగులతో స్నేహంగా ఉంటారు. బంధుమిత్రులతో కార్యసాఫల్యం ఉంటుంది. అన్నదమ్ముల సహకారం లభిస్తుంది. రాజకీయ, కోర్టు వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వృథా ఖర్చులు ఉండవచ్చు.

మిథునం

వ్యాపారం లాభసాటిగా కొనసాగుతుంది. ఉద్యోగస్తులకు బరువు, బాధ్యతలు పెరుగుతాయి. సమయస్ఫూర్తితో పనులు పూర్తి చేసుకుంటారు. బంధుమిత్రుల రాకతో ఖర్చులు పెరగవచ్చును. ఆరోగ్యంపై శ్రద్ధ నిలుపుతారు. తోటి వారితో, స్నేహంగా ఉండండి. రాజకీయ, కోర్టు పనుల వల్ల ఖర్చులు పెరుగుతాయి. ఊహించని వ్యయాలు ముందుకు రావచ్చు. ఇంటి వాతావరణం సంతృప్తిగా ఉంటుంది. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపారంలో సంతృప్తి ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తారు. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం.

కర్కాటకం

పదోన్నతి, గౌరవ మర్యాదలు లభిస్తాయి. రోజువారీ వ్యాపారం లాభసాటిగా ఉంటుంది. అన్నదమ్ములు, బంధువర్గంతో పనులు నెరవేరుతాయి. ఆత్మీయుల సహకారం లభిస్తుంది. వాహనాలు, భూమి కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉత్సాహంగా పనులు చేస్తారు. ఆరోగ్యంగా ఉంటారు. కోర్టు కేసులలో అనుకూల ఫలితాలు వస్తాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరవుతారు. ఇంటి వాతావరణం సంతోషంగా ఉంటుంది.

సింహం

రావలసిన డబ్బు అందుతుంది. కొత్త పనులు ప్రారంభించడంపై మనసు నిలుపుతారు. నలుగురి సహకారమూ లభిస్తుంది. ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరవుతారు. భార్యా పిల్లలతో సంతృప్తిగా గడుపుతారు. తీర్థయాత్రలు, విహార యాత్రలకు ఏర్పాట్లు చేసుకుంటారు. కళాకారులకు ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగస్తులకు పనులలో కొంత జాప్యం జరిగినా నిర్ణయాలు అనుకూలంగా ఉంటాయి. ప్రభుత్వ, రాజకీయ, కోర్టు పనులలో అనుకూల ఫలితాలు ఉంటాయి. బంధువర్గంతో చిన్నపాటి మనస్పర్థలు ఉంటాయి.

కన్య

విద్యార్థుల ఉన్నత విద్య ప్రయత్నాలు ఫలిస్తాయి. కష్టానికి తగిన ప్రతిఫలాన్ని పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో సంతృప్తి ఉంటుంది. శుభకార్య యత్నాలు ఫలిస్తాయి. గౌరవ మర్యాదలు పొందుతారు. ప్రయాణాలు అనుకూలిస్తాయి. దూర ప్రయాణాలు ఉంటాయి. అన్నదమ్ములతో చిన్నపాటి మనస్పర్థలు రావచ్చు. కొత్త వ్యాపారం ప్రారంభిస్తారు. న్యాయ పరమైన సమస్యలను అధిగమిస్తారు. ఇంటి వాతావరణం సంతృప్తికరంగా ఉంటుంది. సంగీత, సాహిత్య రంగాల్లో ఆదాయం పెరుగుతుంది. వస్తువులు కొనుగోలు చేస్తారు. భూముల వల్ల కొంత ఖర్చు ఉండవచ్చు. ఇరుగు పొరుగు సహకారం లభిస్తుంది.

తుల

ఇంటి వాతావరణం అనుకూలిస్తుంది. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ప్రారంభించిన పనులు ఆలస్యంగా పూర్తి కావచ్చు. రాబడికి మించి ఖర్చులు ఉండవచ్చు. నియంత్రణ అవసరం. బరువు, బాధ్యతలు, శ్రమ పెరుగుతాయి. డబ్బు ఆలస్యంగా చేతికి అందడంతో పనులు పూర్తి చేయడంలో జాప్యం జరగవచ్చు. సమాజంలో గౌరవ మర్యాదలు పొందుతారు. ఆఫీసులో పనిభారం పెరుగుతుంది. ఆరోగ్యంపై మనసు నిలుపుతారు. అనవసరమైన ఆలోచనలను పక్కన పెట్టి కార్య నిర్వహణపై దృష్టి సారిస్తారు.

వృశ్చికం

వృత్తిదారులు, ఉద్యోగస్తులు సంతృప్తిగా ఉంటారు. కొత్త ఉద్యోగంలో చేరే అవకాశం ఉంది. వ్యాపారాలు, రోజువారీ కార్యకలాపాలు సజావుగా సాగుతాయి. పనులు నెరవేరుతాయి. అన్నదమ్ముల మధ్య సఖ్యత పెరుగుతుంది. వాహన, భూమి కొనుగోలు ప్రయత్నాలు ఫలించవచ్చు. రాజకీయ, ప్రభుత్వ పనులలో సానుకూల ఫలితాలు ఉంటాయి. కోర్టు కేసులలో విజయం చేకూరుతుంది. సాహితీవేత్తలకు, కళాకారులకు కొత్త అవకాశాలు వస్తాయి. ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరవుతారు.

ధనుస్సు

ప్రయాణాలు కలిసి వస్తాయి. ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తవుతాయి. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు అనుకూలమైన వారం. కష్టానికి తగిన ప్రతిఫలం ఉంటుంది. ఉద్యోగస్తులకు అధికారులతో సత్సంబంధాలు ఉంటాయి. పనులలో బరువు, బాధ్యతలు పెరిగినా సంతోషంగా స్వీకరిస్తారు. ఉత్తమ ఫలితాలు పొందుతారు. రాజకీయ, ప్రభుత్వ, కోర్టు పనులలో అనుకూల ఫలితాలు. ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. పదోన్నతి ఉంటుంది. సమస్యలను అధిగమిస్తారు.

మకరం

తీర్థయాత్రలపై మనసు నిలుపుతారు. ప్రవచనాలకు హాజరవుతారు. ఇంటికి కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. భార్యా పిల్లలతో సంతృప్తిగా ఉంటారు. కళాకారులకు కొత్త అవకాశాలు వస్తాయి. ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఉద్యోగస్తులకు తోటి వారితో సంబంధాలు పెంపొందుతాయి. న్యాయ సమస్యలను అధిగమిస్తారు. స్థిర చరాస్తుల తగాదాలు పరిష్కారం అవుతాయి. బంధువులతో సంబంధాలు మెరుగవుతాయి. భూముల కొనుగోలుపై మనసు నిలుపుతారు.

కుంభం



శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. ఖర్చులు పెరుగుతాయి. రావలసిన డబ్బు పాక్షికంగా, ఆలస్యంగా చేతికి అందుతుంది. దేవతా, గురుభక్తి పెరుగుతుంది. నలుగురిలో గౌరవ మర్యాదలు దక్కుతాయి. అనవసర ఖర్చులతో ముఖ్యమైన పనులు వాయిదా పడవచ్చు. ప్రయాణాలు వృథా. ఆరోగ్యంపై శ్రద్ధ నిలుపుతారు. ఇంటి వాతావరణం అనుకూలంగా ఉంటుంది. న్యాయ పరమైన సమస్యలను అధిగమిస్తారు. ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న వారికి కలిసి వస్తుంది. ఖర్చుల నియంత్రణ అవసరం. వివాదాలకు దూరంగా ఉండాలి.

మీనం

వివాహాది శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. నలుగురికీ ఉపయోగపడే పనులపై మనసు నిలుపుతారు. విద్యార్థులకు అనుకూలమైన వారం. మంచిస్థాయిలో నిలుస్తారు. ఉన్నత విద్య ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త పనులు ప్రారంభిస్తారు. రావలసిన డబ్బు చేతికి వస్తుంది. స్థిర, చరాస్తుల వల్ల ఆదాయం పెరుగుతుంది. కష్టానికి తగిన ప్రతిఫలం ఉంటుంది. ప్రయాణాలు కలిసి వస్తాయి. ఆదాయం క్రమేపీ పెరుగుతుంది. నదీస్నానాలు చేస్తారు. వ్యాపారం సంతృప్తికరంగా కొనసాగుతుంది.